

మాధవరాయుడుపాలెం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కడియం

ప్రముఖ పారిశ్రామికవేత్త, గ్రీన్‌కోర్ చైర్మన్ చెలమశెట్టి సునీల్ శనివారం మాధవరాయుడు పాలెంలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి ఆహ్వానం మేరకు ఆయన నూతన శివాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా సునీల్‌కు సర్పంచ్ చంటి, ఆయన తనయుడు మణీంద్ర ఘన స్వాగతం పలికారు. ఆలయ అభివద్ధికి గ్రీన్ కోర్ అందించిన సహకారానికి కృతజ్ఞతగా సునీల్‌ను ఘనంగా సత్కరించారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని సునీల్ హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఎన్నారై చెలమలశెట్టి వెంకటేశ్వరరావు, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరజాల బాబు, మార్గాని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పుల్లా రామారావు, తిరుమలశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.

ఇబ్బందుల్లో సచివాలయ సిబ్బంది

- వరుస తనిఖీలతో బెంబేలు
- రెగ్యులరైజ్ తరువాత ఒత్తిడి
- ఆందోళనలో ఉద్యోగులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

సచివాలయ ఉద్యోగులను అభద్రతాభావం వెంటాడుతోంది. జిల్లాలోని పలు గ్రామ, వార్డు సచివాలయాలకు కొద్ది నెలలుగా పలు శాఖాధికారులు తనిఖీలకు దిగుతున్నారు. రోజుకో అధికారి రావడం రిజిస్టర్ కావాలని నిలదీయడమే ఈ దుస్థితికి కారణమని తెలుస్తోంది. షోకాజ్ నోటీసులు జారీచేయడంతో సాగుతోన్న ఉన్నతాధికారుల తనిఖీలతో జిల్లాలోని ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారు. ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగులు ఆందోళనలు అనంతరం మొదలైన ఈ తనిఖీలు ప్రస్తుతం పతాక స్థాయికి చేరాయి. ఒక వైపు పని ఒత్తిడి, మరోవైపు వేధింపులను తాళలేక బలవన్మరణానికి పాల్పడిన ఉదాహరణలు జిల్లాలో ఉన్నాయి. సచివాలయ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తర్వాత మొదలైన ఈ తనిఖీల వ్యవహారం మరింత రెట్టింపు అయ్యింది. కొన్నిసార్లు అసలు సంబంధమే లేని ఇతర శాఖాధికారులు కూడా తనిఖీలు చేయడం పరిపాటిగా మారింది. అధికారులు అడిగిన రికార్డులు చూపించకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారు.

షోకాజ్ నోటీసులు జారీ

జిల్లాలో సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసుల జారీ సర్వసాధారణంగా మారింది. కొన్నిసార్లు సంబంధం లేని రికార్డులు కోరడంతో ఉద్యోగులు బిక్క మొహం వేస్తున్నారు. ఉద్యోగుల వివరణ ఇచ్చేప్పటికే షోకాజ్ నోటీసులు అందజేసి వెళ్లిపోతున్నారు. ఒకపుడు డిపిఒ, డిఎల్‌పిఒ తర్వాత కాలంలో డివిడిఒ కూడా తనిఖీలు చేపట్టారు. ఇటీవల కాలంలో పంచాయతీ రాజ్ శాఖ నుంచి అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. వాళ్లతో పాటు మరి కొందరు శాఖ వారు తనిఖీలకు తెరతీస్తున్నారు. ఎవరొచ్చినా 15 రకాల రికార్డులతో పాటు వాళ్ల శాఖల్లో నిర్వహించే తరహా రిజిస్టర్లను సచివాలయాల్లో ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నిస్తున్నారు. పెన్షన్, సంక్షేమ, సహాయ పథకాలకు సంబంధించిన విధులు నిర్వహించే వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ మొదలు డిజిటల్ అసిస్టెంట్లు కూడా 20కి పైగా రిజిస్టర్లను ఎందుకు నిర్వహించడం లేదని నిలదీస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు తొలుత విధుల్లో చేరే సమయంలో అక్కడ చేరే 11 మంది ఉద్యోగులకు విధుల్లో భాగంగా తొమ్మిది రకాల రిజిస్టర్లను అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అందులో రైస్‌కార్డు అప్లికేషన్ వివరాల రిజిస్టర్, పెన్షన్, ఈ సర్టిఫికెట్స్, ఆరోగ్యశ్రీ కార్డు, స్పందన, మూమెంట్ తదితర రిజిస్టర్లు ఉన్నాయి.

రెగ్యులరైజ్ అనంతరం మరింత ఒత్తిడి

ఉద్యోగులను నిర్ణీత కాలం తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని నోటిఫికేషన్ సమయంలోనే స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ తర్వాత కాలయాపన చేసిన విషయం విదితమే. దీంతో సచివాలయ ఉద్యోగులంతా రాష్ట్ర వ్యాప్తంగా అప్పట్లో ఆందోళనలకు చేపట్టడంతో ప్రభుత్వం దిగి వచ్చి షరతులతో కూడిన రెగ్యులరైజేషన్ అమలుచేసింది. ఆ తర్వాత నుంచే ఉద్యోగులపై ఒత్తిడి అస్త్రాలు మొదలయ్యాయి. అందులో భాగంగానే పాత రిజిస్టర్ల విషయం ప్రస్తావించకుండానే మరో తొమ్మిది రకాల రిజిస్టర్లను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో పాత వాటిని పక్కన పెట్టిన ఉద్యోగులు అప్పటి నుంచి నూతన విధానాలనే అవలంబిస్తున్నారు. అందులో భాగంగా కలెక్షన్స్, ఉచిత సర్వీసులు, చలానా, క్యాష్ బ్యాలెన్స్, ఎక్స్‌పెన్సెస్, రీ కన్సలేషన్, హై సెక్యూరిటీ, స్టేషనరీ, స్టాక్ అండ్ సిస్టమ్స్ అనే తొమ్మిది రిజిస్టర్లను సచివాలయ ఉద్యోగులు నిర్వహిస్తూ వస్తున్నారు. కొన్ని నెలలుగా జరుగుతోన్న తనిఖీల్లో పాత రిజిస్టర్లను కూడా అధికారులు అడుగుతుండటం ఉద్యోగులకు తలకు మించిన భారంగా మారుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామ, వార్డు సచివాలయాలకు విధులకు సంబంధించి ఏయే రిజిస్టర్లు నిర్వహించాలన్నది ఒక స్పష్టమైన జీవో ద్వారా తెలియజేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

మోడీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కరపత్రాన్ని శనివారం స్థానిక శ్యామల సెంటర్‌లోని సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, జిల్లా కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా కమిటీ సభ్యులు బి.పవన్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరిందని, ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సంపదను విదేశీ స్వదేశీ సంస్థలకు అప్పగించి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు. దేశానికి వెన్నెముకైన వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు భారత వ్యవసాయ చట్టాలకు సవరణలు చేసిందని, వాటికి వ్యతిరేకంగా దేశంలో రైతాంగం ఏడాదిపాటు ఢిల్లీని దిగ్బంధించిందని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక రూ.400 ఉన్న గ్యాస్ బండ రూ.1200కు చేరిందని, రూ.55 ఉండే లీటరు పెట్రోలు రూ.110 దాటిందన్నారు. మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న సిఐటియు, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతన రూ.26,000, రూ.కనీస పెన్షన్ రూ.10,000 ఇవ్వాలని, అన్ని డిపార్మెంట్లో పనిచేసే ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని, రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పనికి కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, అధిక ధరలు అరికట్టాలని, సామాజిక న్యాయం పాటించాలని, అందరికీ నాణ్యమైన విద్య వైద్యం అందించాలని, భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర 14 డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

ఎస్‌సి కార్పొరేషన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సాయానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కార్యనిర్వాహక సంచాలకుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమత్ జలధార పథకం (ఎజెఎస్) క్రింద నీటి వసతులు లేని ఎస్‌సి రైతుల భూములకు నీటి వసతులు కల్పించేందుకు ఇప్పటికే బ్యాంకు ద్వారా రుణాలు పొందిన దానిలో రూ.50 వేల మేర సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. సంబంధిత కులము, ఆదాయం, తెలుపు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్ జెరాక్సు కాపీలతో పాటు బ్యాంకు నుంచి రుణం పొందినట్లు ధ్రువపత్రాలను జత చేయాలన్నారు. మరో పథకమైన యంగ్ ఎంటర్ ప్రెన్యూర్ పథకం (వైఇఎస్) క్రింద ఎస్‌సిలకు ట్రాక్టర్, ట్రాలీ, కమర్షియల్ వాహనాలు, వేర్ హౌస్, గోదాముల రవాణాకు ఉపయోగ పడే వాహనాలకు బ్యాంకుల నుంచి పొందిన రుణంలో 50 శాతం లేదా రూ.60 వేల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. సంబంధిత ధ్రువపత్రాలతో ఆయా ఎంపిడిఒ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ సహాయక పోస్టుల భర్తీ

ప్రజాశక్తి-గోపాలపురం, చాగల్లు

గోపాలపురం ఐసిడిఎస్ పరిధిలోని గోపాలపురం, దేవరపల్లి పరిధిలో అంగన్‌వాడీ హెల్పర్లు, ఆయా పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఒ వైబిటి.సుందరి తెలిపారు. గోపాలపురం, దేవరపల్లి మండలాల పరిధిలో గుడ్డిగూడెం-1 కేంద్రంలో (బీసీఈ), పెద్దాపురం-1 కేంద్రంలో (ఎస్సీ), పల్లంట్ల-3 కేంద్రంలో (ఓపెన్ క్యాటగిరి), బంధపురం-1 కేంద్రంలో (బిసి-బి) పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 21 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారై ఉండాలని అన్నారు. కనీస పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. వికలాంగులు అతి తక్కువ స్థాయి అంగవైకల్యం కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 23 నుండి 31 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ప్రాజెక్ట్ కార్యాలయంలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. చాగల్లు మండలంలో వివిధ గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సమిశ్ర గూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.ఆషా రోహిణి తెలిపారు.

నన్నయలో సవిస్కార 2కె23 ఫెస్ట్

ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో శనివారం సవిస్కార 2కె23 ఫెస్ట్‌ను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. కన్వెన్షన్ సెంటర్‌లో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అకడమిక్ ఈవెంట్స్ భాగంగా స్పర్థా, యాడ్ మేడ్, బుల్ వజ్ బేర్, ప్లానో, అడ్మినార్, అడ్మెంటార్, టవర్ బిల్డింగ్, సెల్ఫీ టూరిజం, ఫన్ అండ్ మైండ్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాంప్ వాక్ తోపాట వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆయా కళాశాలలకు చెందిన మేనేజ్మెంట్ విద్యార్థులంతా సవిస్కార 2కె23లో హాజరై విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రపేపర్ మిల్ జిఎం చక్రపాణి, బి.బ్రహ్మానందం, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.టేకి, డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ పి.ఉమమహేశ్వరిదేవి, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఎ.శ్రీపద్మవల్లి, డాక్టర్ జి.అలీస్ జాయ్, డాక్టర్ ఎం.రమేష్, డాక్టర్ ఎం.అమ్మిరెడ్డి, డాక్టర్ జె.రవిశంకర్, డాక్టర్ సత్యనారాయణరాజు, ఎం.జోహార్ కృష్ణ, కె.శ్రీనివాసరావు, డాక్టర్ శ్రావ్య పాల్గొన్నారు.

వంగపండు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కడియం

పితృ వియోగంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు వంగపండు వీరభద్రరావు సోదరులను శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు పరామర్శించారు. రామకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వంగపండు సోదరులు వీరవెంకట సత్యన్నారాయణ, వెంకట్రావు, వీరభద్రరావు కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు.

నేడు విద్యుత్ బిల్లుల వసూలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

జిల్లాలోని అన్ని విద్యుత్, రెవెన్యూ కార్యాలయాల్లో ఆదివారం కూడా విద్యుత్ బిల్లులు వసూలు చేస్తారని విద్యుత్ శాఖ ఎస్ఇ టివిఎస్ఎస్ మూర్తి శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ వినియోగదారుల సౌకర్యార్థం వసూలును అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు.

పన్నుల వసూలుకు కౌంటర్లు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, నీటి పన్నుల వసూళ్లకు ఆదివారం ఆరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. బొగ్గులదిబ్బలోని సచివాలయం నెం.42, కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని సచివాలయం నెం.36, సీతంపేట వాటర్‌ట్యాంక్ ఈ సేవా భవనంలోని సచివాలయం నెం.81 అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రకాష్ నగర్‌లోని ఈసేవా భవనంలోని సచివాయం నెం.14, విఎల్‌పురం జలపుష్ప భవనం సమీపంలోని సచివాలయం నెం.23,నారాయణపురం వాంబే గృహాల వద్ద గల సచివాయలయం నెం.3 అందుబాటులో ఉంటాయనిపేర్కొన్నారు.

రాము హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి-నిడదవోలు

శంగవక్షం గ్రామంలో దళిత వాడపై మూకుమ్మడిగా ఆటవికంగా దాడి చేసి నడిపల్లి రాము అనే అమాయక దళితుని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గంగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.సుందరబాబు, గోపి, డొంకా రమేష్, గారపాటి ప్రసన్న కృష్ణ, టి.నాని, లెనిన్, వస్కా ప్రభాకరరావు పాల్గొన్నారు.

111 మందికి దంత వైద్య సేవలు

ప్రజాశక్తి-పెరవలి

ఉసులుమర్రులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరంలో 111మందికి దంత వైద్య సేవలంచారు. డాక్టర్ బివి.రాజు విష్ణు దంత వైద్య కళాశాల సహకారంతో గ్రామ నాయకులు వీరమల్లు సత్యనారాయణ ఆర్థిక సాయంతో ఈ శిబిరం నిర్వహించారు. 66 మంది దంతాల క్లీనింగ్ చేయించుకున్నారు. 45 మందిని చికిత్స కోసం రిఫర్ చేసినట్లు క్యాంపు నిర్వాహకులు డాక్టర్ ఆదిత్య తెలిపారు.

జిల్లాలో 'ఆసరా'కు రూ.276.33 కోట్లు

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ మాధవీల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, కడియం

జిల్లాలో ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ.829.44 కోట్లు మేర వైఎస్ఆర్ ఆసరాను మహిళల బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శనివారం వర్చువల్ విధానంలో 'వైఎస్ఆర్ ఆసరా-2022-23 ఏడాది మూడో విడతగా ఎస్‌హెచ్‌జి గ్రూపుల మహిళల ఖాతాకు జమ చేసే కార్యక్రమం భాగంగా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాకు చెందిన మహిళలకు మూడు విడతల్లో వరుసగా జమ చేసిన మొత్తం జిల్లాలో 2020-21 ఏడాది మొదటి విడతగా 32,313 ఎస్.హెచ్.జి గ్రూపులకు రూ.274.90 కోట్లు, 2021-22 ఏడాది రెండవ విడతగా 32,513 గ్రూపు లకు రూ.278.22 కోట్లు, ప్రస్తుత 2022-23 ఏడాది సంబంధించి మూడో విడతగా 32,491 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ 276.33 కోట్లు జమ చేసినట్టు చెప్పారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ మహిళలకు ఆర్థికంగా సుస్థిరమైన ఆదాయం రావాలనే అంకురార్పణతో వారి వ్యాపారాభివద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన రెడ్డి ఎంతో తోడ్పాటునిస్తున్నారన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వంగా, అక్క చెల్లెమ్మల జీవితాల్లో ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యానికి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నార న్నారు. ఇప్పుడు ఇస్తున్న మూడో విడత వైఎస్ఆర్ ఆసరా మొత్తాన్ని కలుపుకుని మొత్తంగా మూడు విడతల్లో రూ.78.94 లక్షలు అక్కచెల్లెమ్మలకు రూ.19,178.17 కోట్లు లబ్ధిని చేకూర్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, పీడీ డిఆర్డీఏ ఎస్.సుభాషిణి, జిల్లా, మండల సమైఖ్యా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు వైఎస్సార్ ఆసరా ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. ఆసరా వారోత్సవాల్లో భాగంగా కడియం మండలానికి సంబంధించి జేగురుపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో, సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ అధ్యక్షతన శనివారం ఎంపీ మార్గాని భరత్ రామ్ పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తొలుత గ్రామంలో భారీ సంఖ్యలో మహిళలు మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి సొమ్మును రికవరీ చేయాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సోషల్ ఆడిట్‌లో సమర్పించిన నివేదిక ప్రకారం పక్కదారి పట్టిన ఉపాధి హామీ సొమ్మును న్యాయపరంగా రికవరీ చేయాలని మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే షాజహాన్ కోరారు. శనివారం ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. మండలంలోని ఈ శాఖను వెంటనే ప్రక్షాళన చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు యేడాది గా విధులు నిర్వహిస్తున్నా, ఇప్పటి వరకు వారిని అధికారికంగా ధ్రువీకరించక పోవడానికి కారణం ఏమిటని కఠారి సిద్దార్ద్ రాజు అధికారులను ప్రశ్నించారు. వీటిపై డ్వామా పిడి జి.ఎస్.రామ గోపాల్ స్పందిస్తూ మండలం డెల్టా ప్రాంతం కనుక ఉపాధి హామీ పనులు తక్కువగా ఉంటాయని, నీరు ఎక్కువగా ఉండటం వల్ల పనులలో నాణ్యత కూడా తక్కువ ఉందన్నారు. ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే రికవరీకి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'

ప్రజా సమస్యలపై కూడా అంతే వేగంగా స్పందిస్తే బాగుంటుందేమో సార్..!!

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు తప్పకుండా వేయించాలని గోపాలపురం వెటర్నరీ ఎడి డి.శ్రీనివాస్ సూచించారు. శనివారం గోపాలపురంలో టీకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. పశువులు, ఆవులు, గేదెలకు సంక్రమిస్తున్న వ్యాధుల్లో ఇది ఒక ప్రధాన వ్యాధి అని అన్నారు. దీనివల్ల పాల దిగుబడి తగ్గి పశువుల యజమానులకు ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

గోకవరం : జగనన్న కాలనీలో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి డిఎల్‌డిఒ పి.వీణాదేవి అన్నారు. శనివారం మండల కార్యాలయంలో ఎంపిడిఒ కెవిఎస్ఎస్ఎస్.మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వీణాదేవి మాట్లాడారు. మండలంలోని జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గహాలు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి లబ్ధిదారులు గృహాలు కట్టుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

షాపింగ్ కాంప్లెక్స్ ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-కడియం

కడియంలోని గిరజాల కష్ణప్రసాద్ పేరిట గల పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఆక్రమణల తొలగింపుపై ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం కడియం దేవీ చౌక్ సెంటర్ సమీపాన కెనాల్ రోడ్డును ఆనుకొని 11 షాపులతో కాంప్లెక్స్ నిర్మించారు. సువిశాలమైన పార్కింగ్ స్థలం ఉండడంతో అధిక అద్దెలు చెల్లిస్తూ పలువురు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఇందులో కొందరు వ్యాపారులు పార్కింగ్ స్థలాలను పూర్తిగా ఆక్రమించి, అదనంగా షాపులు నిర్మించుకొని ఒక అద్దెతో రెండు షాపులు నిర్వహించుకుంటూ దర్జాగా జీవితం గడిపేస్తున్నారు. దీనితో వివిధ కొనుగోళ్ల నిమిత్తం వచ్చిన ప్రజలు పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతూ, పక్క షాపుల యజమానుల చేత నానా మాటలూ పడుతున్నారు. ప్రస్తుతం పైఅంతస్తులో గిరజాల కృష్ణప్రసాద్ పేరిట మరో 11 షాపులు నిర్మిస్తున్నారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని పైన నిర్మిస్తున్న షాపుల్లో వ్యాపారాలు నిర్వహించ డానికి వీలుగా ఆక్రమణలను తొలగిండంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయితీకి రిఫ్రిజిరేటర్, ఎసి అందజేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పాలంగి గ్రామానికి చెందిన బొక్కా శివ కుమార్ రూ.72 వేల విలువైన రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండీషనర్‌ను పంచాయతీ కార్యాలయానికి అందజేసినట్టు ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు తెలిపారు. ఆయనకు కార్యదర్శి హసన్ జానీ కృతజ్ఞతలు తెలిపారు.

నాగలక్ష్మికి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తమ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బయ్యే నాగలక్ష్మి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు వడ్లూరు జెడ్‌పి పాఠశాల హెచ్ఎం వి.ఎ.సత్యవాణి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని నాగలక్ష్మిని ఆమె అభినందించారు. జాతీయస్థాయి పరీక్షకు అర్హత సాధించి, స్కాలర్షిప్‌కు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్.తేజస్వి, సొసైటీ అధ్యక్షులు కటూరి సిద్ధార్థ రాజు, పిఎంసి చైర్మన్ బయ్యే సత్తిపండు, వేంద్ర రమేష్, రఘుమండ శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో హౌసింగ్ డే

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ప్రభుత్వం ఉచితంగా కేటాయించిన జగనన్న సొంతింటి స్థలంలో లబ్ధిదారులు తప్పనిసరిగా ఇల్లు నిర్మించుకోవాలని ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఉండ్రాజవరం సినిమా హాల్ లే అవుట్ కాలనీలో ఏర్పాటు చేసిన హౌసింగ్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్‌బాబు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ప్రభుత్వం అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ఇంటి నిర్మాణంలో ఎవరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్నా తనను సంప్రదించవచ్చని, లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకుని సొంతింటి కల నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి చిరు సాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం రామన్నపాలెంకు చెందిన కోటాని ఆశ్రుత్ క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఆ చిన్నారి వైద్య చికిత్సకు పల్లంట్ల గ్రామానికి చెందిన కిరణ్ విద్యానికేతన్ విద్యార్థులు, యాజమాన్యం చిరు సాయంగా రూ.5000 ఆర్థిక సాయాన్ని బాలుని తండ్రికి అందజేశారు.

సంతలో ఆసీలు వసూలుకు వేలం

ప్రజాశక్తి-గోపాలపురం

వారపు సంత, రోజువారీ మార్కెట్లో రుసుములు వసూలు చేసుకునే హక్కు పొందెందుకు ఆసక్తి గలవారు పాటలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి ఎస్.చిన్న వెంకయ్యమ్మ కోరారు. గోపాలపురం పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 27న 11 గంటలకు 2023 -24 సంవత్సరానికి వారపు సంత, రోజువారీ మార్కెట్‌లో రుసుములు వసూలు చేసుకునే హక్కు పొందేందుకు వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు.

అక్షయ్ రామ్‌కు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి- గోకవరం

చెన్నై ఆసుపత్రిలో కొంతకాలంగా చికిత్స పొందుతున్న బాలుడు అక్షయ్ రామ్ వైద్యం నిమిత్తం శనివారం వివేకానంద ఆశ్రమం ఫౌండేషన్ యాజమాన్యం రూ.12,600 నగదును వైద్యులు పాలూరి బోసుబాబుకు అందజేశారు. త్వరలోనే బాబు అక్షయ్ రామ్ ఆరోగ్యంగా ఇంటికి రావాలని అందరూ ఆకాంక్షించారు.

ఉద్యమాలపై ఉక్కుపాదం..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఫలితాలు తలకిందులైనప్పటికీ అధికార పార్టీ తీరులో మార్పు రాలేదు. పోలీసు వ్యవస్థ సహకారంతో ప్రజా ఉద్యమాలను అణచి వేసే ప్రక్రియను కొనసాగిస్తూనే ఉంది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1 విడుదల చేసిన విషయం విధితమే. దీనిపై వామపక్ష పార్టీలు, పౌర హక్కుల సంఘాలు దశల వారీగా ఆందోళనలు చేస్తున్నాయి. 'ఛలో అసెంబ్లీ' పిలు నేపథ్యంలో విజయవాడ వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేసి ఆ కార్యక్రమాని వెళ్లేందుకు అనుమతించ`బోమని నోటీసులు ఇచ్చారు. మరో వైపు అంగన్‌వాడీ ఉద్యోగులు, కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు తమ హక్కుల కోసం 'ఛలో విజయవాడ' పిలుపును ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అంగన్‌వాడీలను ఎక్కడిక్కడే అరెస్టులు చేసి మరుసటి రోజు విడుదల చేశారు. ప్రజా గళాన్ని పెడ చెవిన పెడుతున్న ప్రభుత్వ వైఖరిని ఈ అక్రమ అరెస్టులు దర్పణం పడుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను విడనాడకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధిచెప్పటం ఖాయమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వానికి పట్టిన గతే తప్పదనే హెచ్చరికలు విన్పిస్తున్నాయి.

గృహ ప్రవేశాలు మళీ వాయిదా..

ప్రభుత్వ అసమర్థత కారణంగా ప్రజల సొంత ఇంటి కల వాయిదా పడుతోంది. ఉమ్మడి జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు జగనన్న కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయించిన విషయం విదితమే. ఇళ్ల స్థలాల్లో ఇంటి నిర్మాణానికి అవసరాలకు తగ్గట్లుగా నిధులు కేటాయించకపోవటం, క్షేత్రస్థాయిలో ప్రజల విజ్ఞప్తులను పట్టించుకోకపోవటం వంటివి ప్రభుత్వ చిత్తశుద్ధిని దర్పణం పడుతున్నాయి. కాలనీలలో కనీస సౌకర్యాలు కల్పించటంలోనూ వెనకబాటు వెంటాడుతోంది. ప్రజా సమస్యలను పరిష్కరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రజలకు ఆసరా కల్పించకపోగా సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామంటూ ఆర్భాటపు ప్రకటనలు నీటి మీద రాతలుగా మిగిలిపోతున్నాయి. ఫలితంగా ఇప్పటికి మూడు సార్లు వాయిదాలు పడ్డాయి. తొలుత గత ఏడాది డిసెంబరు 21 అనుకున్నప్పటకీ వివిధ కారణాలతో ఉగాది నాటికి వాయిదా వేసింది. నిర్దేశించిన గడువు సమీపించినా పనుల్లో కదలిక లేకపోవడంతో ప్రారంభోత్సవాలను మరోసారి వాయిదా వేసింది. ఏప్రిల్ రెడో వారానికి సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తామని తెలిపింది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజా విజ్ఞప్తులు వినకపోతే మరోసారి అంచనాలుతలకిందులవటం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

శృంగవృక్షంలో దారుణం

అగ్రవర్ణాల దాడిలో ఒక దళిత యువకుడు మృతి చెందిన దారుణమైన ఘటన శృంగవృక్షంలో చోటు చేసుకుంది. నూకాలమ్మ తల్లి, పెద్దింట్లమ్మ అమ్మవారి జాతరలో నడిపల్లి రాము అనే యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనలో నిందితులకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని అక్కడి స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేసి చేతులు దులుపుకోవటమే కాకుండా నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాకినాడ జిల్లాలో 6 నెలల క్రితం దళితులపై దాడి జరిగిన విషయం విధితమే. అనంతరం అధికార పార్టీ ఎంఎల్‌సి అనంత ఉదయ భాస్కర్ తన కారు డ్రైవర్‌ను హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్త సంచలనమైంది. ప్రస్తుతం నిందితుడు బెయిల్‌పై వచ్చి యదేచ్ఛగా తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. కోనసీమ జిల్లాలో జిల్లాకు పేరు ఖరారు చేసే క్రమంలోనూ జరిగిన దారుణ కాండ రాష్ట్ర ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటన వెనుక బిజెపి నాయకులు ఉన్నారనేది బహిరంగ రహస్యం. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అణగారిన వర్గాలు, వెనుకబడిన తరగతుల కోసం పనిచేస్తామంటూ ప్రకటనలు గుప్పిస్తూ ఆచరణలోభిన్నమైన పరస్థితులను సృష్టిస్తున్నాయి. దళితులు, మైనార్టీలపై దాడులు చేయిస్తూ, ఈ దాడులలో నిందితులకు రక్షణ కల్పిస్తున్నాయి. ఇప్పటికైనా పాకులు ఇటువంటి విధానాలకు స్వస్థి చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.

అకాల వర్షం, రైతుకు నష్టం

ఉపరితల ఆవర్తనం కారణంగ జిల్లాలో కురిసిన వర్షాలు ఉద్యాన రైతులు నష్టాలను చవిచూపాయి. జిల్లాలో అరటి, బొప్పాయి, మామిడి తదితర పంటలు దెబ్బతిన్నాయి. రబీ సీజన్ తుది దశకు చేరటంతో వరి రైతులకు ఆందోళన తప్పలేదు. ప్రభుత్వం సకాలంలో స్పందించి ఉద్యాన రైతులకు నష్టపరిహారం అందజేయాలని అన్నదాతలు కోరుతున్నారు. ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

పారిశ్రామికవేత్త ఇంటిలో చోరీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్లీడర్ల వీధిలోని ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే శ్రీనివాస్ ఇంటిలో శనివారం తెల్లవారుజామున దొంగల పడి రూ.3 లక్షల 70 వేలు, రెండు తులాల బంగారు గొలుసు అపహరించారని పోలీసులు తెలిపారు. ఈ సంఘటన గురించి ఇంటిలోని వారు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో సీఐ షేక్ అబ్దుల్ నబీ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. వెనుక భాగం నుండి దొంగలు ఇంటి లోపలికి ప్రవేశించారని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి సీఐ అబ్దుల్ నబి ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - మండపేట

మహిళా అదృశ్యంపై రాయవరం పోలీస్ స్టేషన్ లో శనివారం కేసు నమోదు అయ్యింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. మాచవరం గ్రామానికి చెందిన సత్తి వెంకట్ రెడ్డి అతని భార్య సత్తి వీరభవాని ఇద్దరు కొద్దిరోజులు క్రితం మాట మాట అనుకున్నారు. దీంతో భవాని ఈనెల 23న భర్త లేని సమయంలో ఇద్దరు చిన్నారులను తీసుకుని వెళ్లిపోయింది. బంధువులు, తెలిసినవారిని అడిగిన ఆమె ఆచూకీ లభించకపోవడంతో భర్త వెంకటరెడ్డి శనివారం ఫిర్యాదు చేయగా ఫిర్యాదు ఆధారంగా ఎస్ఐ సురేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాడి ఘటనలో రెండు గ్రూపులపై కేసు నమోదు

ప్రజాశక్తి-నల్లజర్ల

పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన లో రెండు గ్రూపులపై నల్లజర్ల పోలీసులు కేసు నమోదు చేశారు. నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇవి.. మండలంలోని గంటవారి గూడెం గ్రామానికి చెందిన వనచర్ల రామచంద్రరావు బతికున్న కాలంలో సుమారు 2012లో గ్రామంలో తనకున్న ఇంటిని అదే గ్రామానికి చెందిన ఆలపాటి రమేష్ కుటుంబానికి తనకా పెట్టి కొంత సొమ్మును తీసుకున్నట్లు సమాచారం. తనఖా గడువు ముగియడంతో ఇంటిని స్వాధీన పరుచుకుని ఆ ఇంటిలో రమేష్ కుటుంబం వేరే వ్యక్తులకు అద్దెకు ఇచ్చారు. తనఖా గడువు ముగిసిన విషయాన్ని గుర్తించిన వనచర్ల రామచంద్ర రావు కుమారుడు మురళీకృష్ణ తమ ఇంటిని తమకు స్వాధీనం చేయాలని గొడవకు దిగడంతో విషయం కోర్టు వరకు వెళ్లింది. ఈ లోపు ఆ ఇంట్లో అద్దెకుంటున్న వ్యక్తి ఇల్లు ఖాళీ చేయడం తో అదును చూసిన మురళీకృష్ణ తనఖా పెట్టిన ఇంట్లోకి మఖాము మార్చారు. దీంతో తనఖా పరంగా తమ స్వాధీనంలో ఉన్న ఇంట్లోకి అక్రమంగా చొరబడినం దుకు ఖాళీ చేయాలని ఆలపాటి రమేష్ శుక్రవారం సాయంత్రం ఆ ఇంటికి వెళ్లి గొడవకు దిగడంతో ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. ఈ ఘటనలో మురళీకృష్ణకు గాయాలు కాగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రమేష్ తాడేపల్లి గూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయా ఆసుపత్రుల నుంచి అందిన సమాచారం మేరకు నల్లజర్ల సిఐ లక్ష్మణ్ రెడ్డి రెండు గ్రూపులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - పెరవలి

మండలం కాకరపర్రు గ్రామ శివారులో శుక్రవారం రాత్రి కోడి పందేలు ఆడుతున్న 12 మందిని అదుపులో తీసుకున్నామని ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు. పందేలు ఆడుతున్న వారి వద్ద నుంచి రూ. 2100 నగదు, 13 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మండలం లో ఎవరైనా అసాంఘిక కార్యలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్ఎంఎం స్కాలర్‌షిప్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ కి చెందిన గొర్త హర్ష వర్ధన్ ప్రతిష్ఠా కరమైన ఎన్.ఎం.ఎం ఎస్ .ప్రతిభ పరీక్షలో అర్హత సాధించినట్లు హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈ పరీక్ష లో అర్హత సాధించిన వారికి నాలుగు సంవత్సరాల పాటు ఏడాది కి రూ. 12వేల రూపాయలు స్కాలర్షిప్ వస్తుందన్నారు. విద్యార్థిని పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ చందలాడ శ్రీనివాసరావు, హైస్కూల్ సిబ్బంది అభినందించారు.

పోటీలకు ఎంపికైన దేవకి

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు దేవకి

ప్రజాశక్తి - కాకినాడ

రాజస్థాన్లో జరిగే జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు సబ్ జూనియర్స్ కేటగిరిలో టైక్వాండ పోటీలలో పాల్గొనడానికి శ్రీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యా ర్థిని పడగాడి దేవకి అర్హత సాధించినట్లు హెచ్ఎం కె.అప్పారావు తెలిపారు. దేవకి ఇటీవల ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుండి టైక్వాండో జూని యర్స్ అండ్ క్యాడెట్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతాకం సాధించి ఈ నెలలో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొనడానికి రాజస్థాన్ వెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవకిని రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు వి ఎల్ గాంధీ, సమితి కార్యదర్శి కె. మహా లక్ష్మీ, స్కూల్ కరస్పాండెంట్ కె ఎస్ ఎన్ వర్మ, ఉపాధ్యక్షులు బాబ్జి, శ్రీశైలం, కె.సతీష్, ఉపాధ్యాయులు అభినందించి జాతియ స్థాయిలో కూడా రాణించాలన్నారు.

బాదం క్లినికల్ ల్యాబ్‌కు రూ.2 లక్షల విరాళం

ప్రజాశక్తి - కాకినాడ

డాక్టర్ బాదం బాలకష్ణ క్లినికల్ ల్యాబ్‌కు గుండె పనితీరును తెలియజేసే ఇసిజి మిషన్ కొనుగోలు నిమిత్తం స్థానిక జగన్నాథపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ కాశిన వెంకటేశ్వర్రావు, సూర్యకాంతం దంపతులు రూ. రెండు లక్షల విరాళాన్ని ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ బాదం బాలకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో కాశిన భవాని ప్రతాప్, స్నేహ, కాశిన సామ్రాట్, సరిత, ట్రస్టీలు ఆర్వి రమణ మూర్తి, ఏఆర్ మోహన్, రంగా డిజిటల్స్ రంగా రావు, చిట్నీడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తిని కాపాడటమేలా అన్నది చూపుతున్న సిబ్బంది

ఆకట్టుకున్న ఎన్‌డిఆర్ఎఫ్ మాక్ డ్రిల్

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గానికి సంబంధించి ప్రకతి వైపరీత్యాలు, తుపానులు, వరదలు వచ్చినప్పుడు రక్షణ దళాలు ప్రజలను ఎలా కాపాడతారు అనే దానిపై స్థానిక గౌతమీ గోదావరి నది భారత్ మాత విగ్రహం వద్ద ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది శనివారం వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని కాపాడి పునరావాసం కల్పించటంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. నీటిలో చిక్కుకున్నవారిని కాపాడే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఇళ్లు కూలి శిథిలాల కింద చిక్కుకున్నవారిని ఆస్పత్రికి తరలించే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. కార్యక్రమంలో ముందుగా గోదావరి తీర ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ తుపాన్ హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారుని రక్షించి ఆసుపత్రికి తరలించారు. వరద ప్రభావానికి నివాసాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించి ఆహారం అందించారు. పెనుగాలులకు ఇళ్లు కూలి ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఇలా వివిధ కార్యక్రమాలతో అవగాహన కల్పించారు. పుదుచ్చేరి డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 3గంటల పాటు మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ రెవెన్యూ, పోలీస్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పశువులు, కోళ్ల ప్రదర్శన

యానాం నియోజకవర్గంలో పుదుచ్చేరి పశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పశువుల ఆసుపత్రి ఆవరణలో నేడు (ఆదివారం) ఉదయం పశు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యశాఖ అధికారి తెలిపారు.ఈ మేరకు యానాంలో పశు పెంపకదారులు తమ మేలు రకపు జాతి ఆవులు, గేదెలు, పేయలు, మేకలు,గొర్రెలు అన్ని రకముల కోళ్ళ, జాతి కుక్కలు ప్రదర్శించుటకు ఆహ్వానించారు. అర్హులైన వారు పశు పునరుత్పత్తి పుస్తకం, పెంపుడు కుక్కలకు రాబిస్ వాక్సినేషన్ వేయించిన కార్డులు పట్టుకుని రావాలని సూచించారు. ముందుగా ప్రదర్శనలో ఉంచే పశువుల వివరాలు నమోదు చేసుకోవాలని, ప్రదర్శనలో విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు.

జెఎన్‌టియుకెలో టెక్‌ఫెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్ టియుకె ప్రాంగణంలో సివిల్ ఇంజనీరింగ్ (సిఈ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సిఎస్ఈ), పెట్రోలియం ఇంజనీరింగ్ పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ భాగాల వారు జెఎన్‌టియుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ సహకారంతో జాతీయస్థాయి సింపోజియం టెక్ ఫెస్ట్‌ను నిర్వహించారు. సిఈ ఫెస్ట్ ను సౌధా-2కె23, సిఎస్ఈ ఫెస్ట్ ను జైగెస్ట్-2కె23, పిఈ అండ్ పిసిఈ ఫెస్ట్ ను ఇంధన్-2కె23గా వ్యవహరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. రెక్టార్ కెవి. రమణ విచ్చేయగా రిజిస్ట్రార్ ఎల్. సుమలత, ఓఎస్ అండ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి .డి.కోటేశ్వర రావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ఎం.హెచ్.ఎం. కృష్ణప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్లు యు.వి.రత్న కుమారి, .కె.మీరాసాహెబ్, పెట్రోలియం కోర్సుల అకడమిక్ అడ్వయిజర్ కెవి.రావు పాల్గొన్నారు. సిఎస్ఈ విభాగాధిపతి ఒ. శ్రీనివాసరావు, పిఇ అండ్ పిసి ఈ విభాగాధిపతి. కె. కష్ణభాస్కర్, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు జి.సూర్యరమా, ఎస్.షమీం భాను, డా.ఎస్.సరేఖ, డా.ఏ.కరుణలు జ్యోతిప్రజ్వలన అనంతరం మూడు విభాగాల సావనీర్లను, సిడిలను విడుదల చేశారు.

విజయవంతంగా ఫుడ్ టెస్టింగ్ లేబరేటరీ

జెఎన్టియుకె, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ఆర్థిక సహకారంతో 2014లో స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని ఫుడ్ టెస్టింగ్ లేబొరేటరీలో ఆహార నాణ్యతా పరీక్షల కోసం ఏర్పాటుచేసిన ప్రయోగశాల విజయవంతంగా నడుస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఏపిఎస్సిహెచ్ఎస్ఈ) ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి తెలిపారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఎం. రమేష్ మార్గదర్శకత్వంలో నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ లేబొరేటరీస్, ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అసెస్మెంట్ కోసం దరఖాస్తు చేయగా వీటికి సంబంధించిన అక్రిడిటేషన్ సర్టిఫికెట్‌ను శనివారం ఎపి రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉపకులపతి జివిఆర్. ప్రసాదరాజు, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి ఎం.రమేష్‌లకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ప్రదానం చేశారు.

అక్రిడిటేషన్ సర్టిఫికెట్‌ను అందుకుంటున్న వీసీ ప్రసాదరాజు, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి రమేష్

జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్

ప్రజాశక్తి- రౌతులపూడి

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా గొంప శివకుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఇసరపు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా గొంప శివకుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామకపత్రం అందజేశారని శివకుమార్ శనివారం తెలిపారు ఈ సందర్భంగా గొంప శివకుమార్ యాదవ్ ను ఏలేశ్వరం ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాల్లోని యాదవ నేతలు అభినందనలు తెలిపారు.

రత్నగిరి ఇఒగా ఆజాద్ కొనసాగింపు

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం ఇఒగా చంద్ర శేఖర ఆజాద్‌నే కొనసాగిస్తూ రాష్ట దేవదాయ శాఖ కమిషనర్ నుండి అన్నవరం దేవస్థానానికి శనివారం ఉత్తర్వులు అందాయి. దీనితో రత్నగిరిపై సుమారు నెల రోజులుగా ఇఒ ఆజాదా, ఎన్.వివిఎస్.ఎన్. మూర్తా అన్న ఉత్కంఠ వీడింది. దీనికి సంబంధించి గత కొంతకాలంగా అన్నవరం దేవస్థానం ఇఒగా ఎన్.వి.ఎస్.ఎన్. మూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల తన మాతృమూర్తి కాలం చేయడంతో ఈ నెల 17 వరకు సెలవు పెట్టారు. ఈ నేపథ్యంలో దేవదాయ శాఖ కార్యాలయంలో ఉన్న రీజనల్ జాయింట్ కమిషనర్ చంద్ర శేఖర ఆజాద్ ను రత్నగిరికి ఇన్‌చార్జి ఇఒ గా నియమించారు. బాధ్యతలు తీసుకున్న ఆజాద్ దేవస్థానంలో నెల కొని ఉన్న సమస్యలన్నీ పోయి, ఉద్యోగుల్లో క్రమ శిక్షణ చర్యలుతో బాధ్యత లు నిర్వహించడం, పరిశుభ్రత ఏర్పడడం ,భక్తులకు దోపిడీ గురికాకుండా నియంత్రించడం వంటి పెను మార్పులు వచ్చాయి. ఈ.పరిస్థితిలో సెలవు పూర్తి చేసుకున్న మూర్తిని ఇక్కడ కొనసాగించకుండ ,దేవదాయ శాఖ కార్యాలయంలో నియమించారు. ఆజాద్‌నే రత్నగిర్రి ఇఒగా కొనసాగిస్తు, ఉత్తర్వులు జారీ చేశారు.

ఇఒగా బాధ్యతలు చేపట్టనున్న చంద్రశేఖర్ ఆజాద్

మాజీ సర్పంచ్‌కు దాట్ల పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఇటీవల గుండె శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న గాడిమొగ మాజీ సర్పంచ్ లంకే రాముడు ను మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం పరామర్శించారు. ఆయన వెంట అమలాపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, మందాల గంగ సూర్య నారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, లంకే నూకరాజు, తదితరులు ఉన్నారు.

కొండబాబుని విమర్శించే అర్హత లేదు

ప్రజాశక్తి -కాకినాడ కార్పొరేషన్

వైసిపి నాయకులకు మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబును విమర్శించే అర్హత లేదని కాకినాడ నగర తెలుగు మహిళలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ పార్లమెంటరీ తెలుగు మహిళ అధికార ప్రతినిధి మీసాల సునీత మాట్లాడుతూ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ గత కొంతకాలంగా మూతపడడంపై మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండ`బాబు ప్రశ్నిస్తే దాని కోసం మాట్లాడుకుండా తెలుగు దేశం పార్టీలో నెగ్గి వైసిపి పార్టీకి అమ్ముడుపోయిన సుంకర శివ ప్రసన్న విమర్శలు చేయడం వైసిపి పార్టీ మహిళలే సిగ్గుతో తలదించుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీలో కొండబాబు చుట్టూ దొంగలు ఉన్నారని శివ ప్రస్సన్న మాట్లాడరని మీరు దొంగలు అనే విషయం తెలియకే కొండబాబు మీలాంటి వారికి తెలుగుదేశం పార్టీ కార్పొరేటరగా నెగ్గించారన్నారు. నగరాన్ని దోపిడీలు, భూకబ్జాలు, మాదక ద్రవ్యాల నగరంగా మార్చేసి యువత జీవితాలు నాశనం చేస్తున్న ద్వారాపూడికి భజన చేస్తున్న శివ ప్రసన్న వనమాడి కొండబాబుపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో మహిళా నాయకులు కొల్లు కుమారి, బంగారు సూర్యావతి, దేవు జయలక్ష్మి, పీర్ల లక్ష్మీ ప్రసన్న, వడిసెల దాలమ్మ, పాల్గొన్నారు.

టిడ్కో గృహాల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

స్థానిక టిడ్కో గృహ సముదాయాలను మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్‌లతో కలసి శనివారం పరిశీలించారు. స్థానిక నివాసితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా సరిపోవడం లేదని అక్కడి ప్రజలు చెప్పడంతో నీళ్ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొంతమంది బాధ్యత రాహిత్యంగా వాటర్ ట్యాప్ లు కట్టకుండా ఇళ్లకు తాళాలు వేసుకొని వెళ్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లుబాటు కాదు

స్థానిక గొల్లపుంత కాలనీలోని టిడ్కో గృహాల అమ్మకాలు చెల్లుబాటు కాదని వాటిని అమ్మినా,కొనుగోలు చేసిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మండపేట మున్సిపల్ కమిషనర్ త్రిపర్ణ రామ్‌కుమార్ అన్నారు. లావాదేవీలు జరిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మొదటి విడతలో అప్పగించిన 2109 గృహాల్లో లబ్ధిదారులు నివాసముండాలని లేకపోతే మున్సిపల్ కార్యాలయం వాటిని స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు.

31న ఎస్‌సి వర్గీకరణ బిల్లు కోసం ధర్నా

ప్రజాశక్తి - అయినవిల్లి

ఎస్‌సి వర్గీకరణ బిల్లు కోసం ఈ నెల 31న కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ధర్నా, వచ్చే నెల 4న రహదారుల దిగ్బంధం కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్ఆర్‌పిఎస్, ఎమ్ఎస్‌పి నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ముఖ్యనాయకులు సమావేశం కె.జగన్నాథపురంలో ఉప సర్పంచ్ ఆకుమర్తి దుర్గారావు ఇంటివద్ద పి.గన్నవరం నియోజకవర్గ ఎంఎస్‌పి ఇంఛార్జి నేదునూరి నాని అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్ఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఇన్ఛార్జ్ ముమ్మిడివరపు చిన్నసుబ్బారావు, జిల్లా ఇంచార్జ్ యార్లగడ్డ సత్తిబాబు, జిల్లా అధ్యక్షుడు సవరపు భైరమూర్తి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పై కార్యక్రమలకు ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు కదలిరావాలన్నారు. కార్యక్రమంలో నూటికుర్తి సత్యనారాయణ, చెట్ల.రామారావు, లంక రామకష్ణ, గంధం యాకోబు, లుటుకుర్తి చిన్న, ఆకుమర్తి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని ఏడిద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి చదువుతున్న 120 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వాసవిక్లబ్ ప్రతినిధులు బోనగిరి పాపారావు దంపతులు సమకూర్చిన పరీక్షా సామాగ్రిని వైస్ ఎంపీపీ పసుమర్తి నాగబాబు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా శ్రద్ధగా చదువుకుని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అ ఈ కార్యక్రమంలో ఆర్ సి క్లబ్ ఛైర్మన్ వెత్సా రత్నకుమారి, సిహెచ్ లోవరాజు, ఎ. పుష్ప ప్రధానోపాధ్యాయులు ఐజాక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **అంబాజీపేట** హైస్కూల్ సెంటర్ గా పదో తరగతి పరీక్షలు రాసే 130 మంది విద్యార్థులకు మర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సరస్వతీ పూజ నిర్వహించారు. హెచ్ఎం భీర హనుమంతరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అయినవిల్లి దేవస్థానం అందించిన 130 పెన్నులు, హాల్ టికెట్ల కవర్లు విద్యార్థులకు అందించారు. పూర్వ విద్యార్థి కుంపట్ల మాణిక్యాలరావు విద్యార్థులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో కామిశెట్టి మధుబాబు ఉపాధ్యాయులు ఎం.ఎన్. శ్రీనివాస్, బి.వెంకటేశ్వరరావు, వి.సత్యనారాయణ, ఎంఎల్ గాయత్రి, ఎస్ విఆర్ఎస్.శర్మ, కెఎస్ఎస్.రాము, బివి.సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - రాజోలు

ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలనకు రోటరీ విశేష కృషి చేస్తున్నట్లు రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ వి.భాస్కర్ రామ్ అన్నారు. శనివారం రాజోలు రోటరీ క్లబ్ భవనం లో రాజోలు, మలికిపురం, అమలాపురం, ముమ్మిడివరం మండలాల రోటరీ క్లబ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పోలియో పూర్తిగా నివారించబడిందని, కానీ అమెరికా దేశంలో పోలియో వైరస్ కనపడటం వలన రోటరీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తిరిగి పోలియో నిర్మూలనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. పోలియో రహిత ప్రపంచమే ధ్యేయంగా 35 సంవత్సరాల నుంచి రోటరీ ఇంటర్నేషనల్ చేస్తున్న కషి అనిర్వచనీయన్నారు. పోలియో నివారణకు ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలలో వ్యాక్సినేషన్‌కు రోటరీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఎండి మెహిద్దిన్, రాజోలు రోటరీ ప్రెసిడెంట్ దార్ల పాపయ్య చారి, సెక్రటరీ చిన్నాయుడు, గెద్దం పిలిప్ రాజు,సామిసెట్టి మురళీ కృష్ణ తదితరులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ కి చెందిన పెచ్చెట్టి రోహిత్, మాచగిరి తేజస్విని లు 2022- 23 విద్యాసంవత్సరానికిక నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌నకు ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలలో అర్హత పొందినట్లు హెచ్ఎం వీర హనుమంతరావు శనివారం తెలిపారు. వారికి ఏటా రూ.12వేలు చొప్పున నాలుగేళ్ల పాటు పారితోషకం ప్రభుత్వ అందిస్తుం దన్నారు. విద్యార్థులకు తర్ఫీది ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని మహమ్మద్ ఉన్నిసా బేగం లను అభినందించారు. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి లక్ష్మీపతి, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ హరిగల రామ తులసి, కామిశెట్టి మధుబాబు తదితరులు అభినందించారు. **అమలాపురం రూరల్** పాలగుమ్మి జెడ్‌పి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు ఇటీవల విడుదలైన ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో విజయం సాధించినట్లు హెచ్ఎం కె.నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి విద్యార్థులు కె. మోహిత లక్ష్మీ సౌమ్య , సిహెచ్.లోకేష్ లు 2022-23 సంవత్సరానికి గాను ఈ స్కాలర్షిప్‌నకు ఎంపికయ్యారనీ ఆయన అన్నారు. ఎంపికైన విద్యార్థులను పేరెంట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ కుడిపూడి యోగీశ్వరి, ఎంపిటిసి సభ్యురాలు పాలగుమ్మి విజయ వాసు, గ్రామ సర్పంచ్ కుడిపూడి రామలక్ష్మి తదితరులు అభినందించారు.

చెత్త నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఉండూరు గ్రామంలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జగ్గంపేట, ప్రత్తిపాడు మండలాల నుంచి ఆదర్శ గ్రామాలకు ఎంపిక కాబడిన నాలుగు గ్రామాల ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు. ఫేజ్ టు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ డి శ్రీ లలిత పాల్గొని మాట్లాడారు.

మురుగు సమస్య పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో డ్రెయినేజీ లేక మురుగునీరు నిలిచిపోవడంతో రోగాల బారినబడి ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనిపై గ్రామస్తులు స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌సి కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

అమలాపురం మండలం, కామనగరువు, విత్తనాల వారిపాలెంనకు చెందిన కాండ్రేగుల సత్యసాయి సంతోష్ పాస్‌పోర్ట్ (**పాస్‌పోర్ట్ నెంబర్ R277959**) అమలాపురం స్థానిక విత్తనాలవారి కాలవగట్టు వద్ద జిరాక్స్ తీయించుకొను నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

కాండ్రేగుల సత్య సాయి సంతోష్
తండ్రి: కాండ్రేగుల వరప్రసాద్,
విత్తనాల వారిపాలెం, కామనగరువు,
అమలాపురం మండలం,
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 95738 79287

దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, మొండెపులంక గ్రామ కాపురస్తులు మార్ని సత్య ధర్మశ్రీనివాస్ గారికి చెందిన స్థలము అనగా తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం, కడియం గ్రామమునకు చెందిన ఆర్.ఎస్.నెం. 463/1 రులో చ॥గ॥ 72-19లు ఖాళీ స్థలమునకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం. 7541/2022రుకు ఒరిజినల్ దస్తావేజు యాగన రాజేశ్వరరావు గారి యొక్క డో.నెం. 4-15రుకు కార్యాలయమునకు సంబంధించిన గుమస్తా గారు అయిన కె.వెంకటేశ్వర్లు గారు కడియం గ్రామములో గల జిరాక్సు షాపునకు వెళ్ళు సమయంలో మార్గ మధ్యములో పడిపోయినది. కావున సదరు ఒరిజినల్ దస్తావేజు (నెం. 7541/2022) ఎవరికైనా దొరికిన ఎడల దయచేసి ఈ క్రింద ఉదహరించిన ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.

యాగన రాజేశ్వరరావు
సెల్: 94405 37047

గ్రామపంచాయతి కార్యాలయం, ఏడిద

ఆ.క. నెం. 19/2023 — **బహిరంగ వేలం ప్రకటన** — తేది:25-03-2023

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ఏడిద గ్రామపంచాయితీ పరిధిలో గల ఈక్రింది నుదహరించిన అయిటములు 2022-2023 సం॥రం అనగా ది. 1-4-2023 తేది నుండి ది. 31-3-2024వ తేది వరకు మార్కెట్ నందు రోజువారి ఫీజులు మరియు వారపు సంత నందు ఫీజులు వసూలు చేసుకొనే హక్కునకు మరియు 2022-2023 సం॥రం తాలూకు పాత పేపర్లు మరియు పైపు సామాన్లు బహిరంగ వేలం నందు విక్రయించుటకు గాను ది. 31-3-2023వ తేది శుక్రవారం మధ్యాహ్నం గం॥ 3-00 లకు ఏడిద గ్రామపంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని బహిరంగ వేలం నిర్వహించబడును. వేలం షరతులను, మిగిలిన వివరములను పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళలయందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పాట వివరములు	సాల్వెన్సీ వివరం	చెల్లించవలసిన ధరావత్తు
1.	2023-2024 సం॥రంనకు అనగా ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు రోజువారి మరియు వారపు సంత మార్కెట్ నందు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు	రు.1,00,000/-	రు.5,000/-
2	2023-2024 సం॥రంనకు అనగా ది. 1-4-2023 నుండి ది. 31-3-2024 వరకు జంతువధశాల (కబేళా) నందు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు	--	రు.2,000/-
3	2022-2023 సం॥రం గ్రంథాలయం తాలూకు పాత పేపర్లు	--	రు.500/-
4	2022-2023 సం॥రం తాలూకు పాత పైపు సామాన్లు	--	రు.500/-

గమనిక: 1) పంచాయితీకి ఏదైనా మొత్తము బకాయి ఉన్న యెడల పాటలో పాల్గొనుటకు అనర్హులు. 2) అయిటం నెం. 3, 4లకు పాట పాడిన ఆసామిలు పాట ఖాయపర్చిన వెంటనే పూర్తి సొమ్ము చెల్లించవలెను.

సం/- **యు.వీర్రాజు**, పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ, ఏడిద
సం/- **బూరిగ ఆశీర్వాదం**, గ్రామ సర్పంచ్, గ్రామపంచాయితీ, ఏడిద

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో: పిఠాపురం
O.S. No. 138/2016
Between:
నేలకంటి శేషగిరి Rep. by GPA Holder
జొన్నలగడ్డ రవిశంకర్ ...వాది
మరియు
సంకు వెంకటేశ్వరరావు మరియు ఇతరులు ...ప్రతివాదులు

5, 6, 8 ప్రతివాదులు:
5) బుర్రా సూర్యవర్ధని, భర్త: బి.ఎ. శాస్త్రి, గృహిణి, వయస్సు 57 సం॥లు, ఇంటి నెం. 3-144, రాజా వీధి, కొమరిపాలెం, బిక్కవోలు మండలం, తూ॥గో॥ జిల్లా.
6) ఎన్.ఎస్.వి.ఎన్. శివాజీ మూర్తి, తండ్రి: (లేటు) వెంకటరమణ మూర్తి, వ్యవసాయం, వయస్సు 55 సం॥లు, ఇంటి నెం. 3-144, రాజా వీధి, కొమరిపాలెం, బిక్కవోలు మండలం, తూ॥గో॥ జిల్లా.
8) దాసరి భారతీదేవి, భర్త: రమేష్, గృహిణి, వయస్సు 50 సం॥లు, డో.నెం. 70-14-8/15/1, ఫ్లాట్ నెం. 2, అక్షయ రెసిడెన్సీ, జయేంద్రనగర్, కాకినాడ-3.

పై నెంబరు దావా నందు 5, 6, 8 ప్రతివాదులైన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 31-03-2023** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది.31-03-2023వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
వాయిదా: 31-03-2023

మేరుగు రాజారావు, సి.హెచ్. రమణి
అడ్వకేట్స్, పిఠాపురం. సెల్: 9440522671
పిఠాపురం. ది.25-03-2023

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 145/2022 in O.S. 145/2022
Between:
కరణం వెంకట మహేశ్వరరావు ...డిక్రీహోల్డర్
మరియు
బద్దీ మంగా వగైరాలు ...జడ్జిమెంట్‌డెట్టార్స్

DHr వేయించిన వేలం ప్రకటన

శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి యెదుట **ది. 10-04-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** లగాయితూ కోర్టు యిస్తియార్ల ప్రకారం వేలం వేయబడును. ఆసక్తి కలవారు వచ్చి పాడుకోవచ్చును. వివరములకు కోర్టు నాజరు గారి ఆఫీసులో గానీ, DHr అడ్వకేట్ గారి ఆఫీసులో గానీ తెలుసుకోవచ్చును.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్-రిజిస్ట్రారీ వారి ఆఫీసులో చేరిన సామర్లకోట మున్సిపల్ ఏరియా భీమవరం గ్రామం, సర్వే నెం.3/2ఎ, డో.నెం.12-6-142, 12-6-142/1, పెంకుటిల్లు, అసెస్మెంట్ నెం. 1066003856 పెంకుటిల్లుని కూల్చివేసిన పిమ్మట ఖాళీ స్థలం ఏదైతే పడమర దిక్కున ఉన్న డో.నెం. 12-6-142/1 విస్తీర్ణము 63.36 చ॥గ॥లు లేక 52.97 చ॥మీ॥లు ఖాళీ స్థలంనకు క్రింది హద్దులు మరియు కొలతలలో: **తూర్పు:** అ. 30.3 లు – బద్దీ కొండయ్య ఆస్తి; **దక్షిణం:** అ. 18.6 లు – గుమ్మాళ్ళ వెంకటరావు గారి తాలూకు ప్రహరీ గోడ; **పడమర:** అ. 29.0 లు – ప్రత్తిపాటి బాబూరావు గారి స్థలం; **ఉత్తరం:** అ. 19.0 లు – రోడ్డు.

పైన పేర్కొనబడిన హద్దులలో 63.36 చ॥గ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము అనుభోగ హక్కులతో సహ (లేదా) అన్ని ఈజిమెంట్ హక్కులతో సహా.

DHr విలువ : రూ. 5,00,000/-
అమీనా విలువ : రూ. 14,00,000/-
JDr విలువ : ఇచ్చియుండలేదు

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081